క్లుప్తంగా

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ , క్యాలెంటర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ప్రేమ్‌సాగర్

ఎటపాక: యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. మండల పరిషత్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, ఎంఈవో రాజులు చేతుల మీదుగా యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల కార్యదర్శి కరేటి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ ప్రతినిధులు విజయ్, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, బాల కోటయ్య, రమాదేవి, రత్నారావు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి నిధులు

కొయ్యూరు: చిట్టింపాడ పంచాయతీ గోప వరం నుంచి లింగాపురం వరకు 3.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు మంజూరైంది. ఉపాధి హామీ నిధులతో దీన్ని నిర్మిస్తున్నారు. సుమారు 3.5 కిలోమీటర్లు ఉన్న రహదారికి రూ.3.5 కోట్లు నిధులు మంజూరైనట్టు గిరిజన సంక్షేమ శాఖ జేఈ శ్రీ విద్య తెలిపారు. కాంట్రాక్టర్ త్వరలో పనులు చేపడతారన్నారు.

65 మందికి వైద్య పరీక్షలు



తంటికొండలో వైద్యశిబిరానికి వచ్చిన రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

రాజవొమ్మంగి: మండలంలోని తంటికొండ గ్రామంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో 65 మందికి వైద్య పరీక్షలు చేశారు. శిబిరానికి వచ్చిన పలువురు రోగుల రక్త నమూనాలు సేకరించారు. బీపీ సుగర్ సమస్యలున్న వారిని గుర్తించినట్టు 104 డీఈఓ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తెలిపారు. అదే విధంగా చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలకు వివిధ పరీక్షలు చేసి మందులు అందజేసినట్ల తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మణ్, హెచ్‌వీ రమాబాయి, ఏఎన్ఎం సన్యాసమ్మ, పైలట్ కనకరాజు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

5న విజయవాడలో హైందవ శంఖారావం



హైందవ శంఖారావం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

రంపచోడవరం : విజయవాడలో ఈనెల 5న జరగనున్న హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ పోస్టర్‌ను రంపచోడవరం ఖండ కన్వీనర్ రామారెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణకిషోర్ విడుదల చేశారు. రంపచోడవరంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాగవీరభద్రరావు, లీలానాగు వీరభద్రగుప్తా, పుష్కరం, శ్రీనివాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి సాయం



ఉపాధ్యాయుడి కుటుంబానికి సాయమందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

రంపచోడవరం : మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయుడు దూడ ఫ్రాన్సిస్ ప్రేమకుమార్ కుటుంబానికి యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం ద్వారా రూ.3 లక్షల చెక్కును అందచేశారు. స్థానిక యూటీఎఫ్ హోంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ ఎగ్జిక్యూటివ్ బోర్డు డైరక్టర్ గడిపె విశ్వరాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ద్వారా సుమారు 360 మంది మృతుల కుటుంబాలకు ఆర్థికసాయమందించినట్టు చెప్పారు. సనాతనబాబు, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యం..

ప్రగతికి మార్గం

విస్తారంగా చిరుధ్యానాల సాగు | ఆశాజనకంగా దిగుబడులు | ఆశక్తి చూపుతున్న గిరి రైతులు



భీమలోయలో సామ పంట

జి.మాడుగుల: ప్రకృతి వ్యవసాయంతో చిరుధ్యానాల పంటల దిగుబడులను రైతులు సాధిస్తున్నారు. మార్కెట్‌లో చిరుధాన్యాలకు డిమాండ్ ఉంది. దీంతో గిరిజన రైతులు ఎక్కువ విస్తీర్ణంలో చిరుధాన్యాలను పండిస్తున్నారు. మండలంలో సొలభం పంచాయతీలో పలు గ్రామాల్లో సామలు, రాగులు, కొర్రలు, జొన్నలు పంటలపై రైతులు దృష్టి సారించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు అధిక దిగుబడులు సాధించారు. ప్రకృతి సాగుపై రైతులకు ఎప్పటికప్పుడు సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు,, సిబ్బంది నిర్వహించిన పొలంబడి ద్వారా సూచనలు, సలహాలిస్తున్నారు. జీవామృతంపై శిక్షణ, పంటలకు వినియోగం వంటి కార్యక్రమాలతో ఆశాజకనంగా పంటల దిగుబడులు సాధించటానికి ఎంతగానో దోహదపడుతున్నాయనిరైతులు చెబుతున్నారు.. పంటల వలన ఆరోగ్యంగా ఉండడమే కాకుండా భూమి సారవంతంగా మారుతుందని వ్యవసాయధికారులు చెబుతున్నారు. సొలభం పంచాయతీలో భీమలోయ, తాసురు బయలు, ఎస్.కొత్తూరు, గొందిగూడ, వనభరంగిపాడు తదితర గ్రామాల్లో సుమారు 800 ఎకరాల్లో సామలు, రాగులు కొర్రలు, జొన్నలు(మిల్లెట్స్) పంటలు 180 మంది రైతులు పంటలు వేసి అధిక దిగుబడులు పొందారు .ఆయా పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లభిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, ఎఫ్‌పీవో సభ్యులు(ఫైల్)

ధరలు ఇలా

సామలు-కిలో రూ.35, రాగులు కిలో రూ.37, కొర్రలు కిలో రూ.40 నిర్ణయించి ఎఫ్‌పీవో ద్వారా మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. వారపు సంతల్లో విక్రయించేందుకు రైతులు సంసిద్ధమవుతున్నారు. ధరలు బాగుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తునఆనరు.



తాసరుబయలు గ్రామంలో రాగుల పంట

ఎఫ్‌పీవో ద్వారా కొనుగోలు



మత్స్యదేవత ఎఫ్‌పీవో ద్వారా చిరుధాన్యాల పంటను గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తున్నాం. ఈ సంవత్సరం 800ఎకరాలకు (సామలు, రాగులు తదితర పంటలు) విస్తరించాం. గిరిజన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తున్నాం. పంటల సాగులో వ్యవసాయ అధికారులతో తగిన మెలకువలను నేర్పిస్తున్నాం. చిరుధాన్యాల పంటలను ల్యాబ్‌లకు పంపించి ఆర్గానిక్ సర్టిఫికెట్లు ఇప్పిస్తున్నాం. దీంతో మరింత ధరలు పొందటానికి అవకాశం ఉంది. రానున్న కాలంలో మరెన్ని గ్రామాలకు చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నాం.

– ఐసరం హనుమంతరావు, సీఈవో, మత్స్యదేవత ఎఫ్‌పీవో, సొలభం, జి.మాడుగుల

దిగుబడి బాగుంది



మత్స్యదేవత ఎఫ్‌పీవో ద్వారా ఉచితం అందించిన విత్తనాలు, ఇతర ప్రోత్సాహం, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అందిస్తున్న సూచనలు, సలహాలను పాటించి చిరుధాన్యాల సాగు చేస్తున్నాను. గత సంవత్సరం 2ఎకరాల్లో సామాలు పంట వేయగా 2000 కిలోలు దిగుబడి వచ్చింది. ఈ సంవత్సరం 2.50ఎకరాల్లో సామలు, రాగుల పంటలను వేశారు. దిగుబడి బాగానే ఉంది. ఈ పంటలు లాభసాటినే ఉంది.

– చినమత్స్యకొండబాబు, రైతు, గడుతూరు

గిట్టుబాటు ధరలు



ప్రకృతి వ్యవసాయం ద్వారా రాగులు, సామలు వంటి చిరుధాన్యాల పంటలతో రైతులకు ఆదాయం బాగానే వస్తుంది.ఈ సంవత్సరం సామలు, రాగుల పంటలు రెండు ఎకరాల్లో పండించాను.పంటల దిగుబడి వచ్చింది. ఇంటి అవసరాలకు మినహాయించి మిగతా పంటను విక్రయిస్తున్నాం. దిగుబడులు తగ్గట్టుగానే మార్కెట్‌ల్లో గిట్టుబాటు ధరలు లభిస్తుండడంతో ఆనందంగా ఉంది.

– ఐసరం మహేశ్వరి, మహిళా రైతు(యూనిట్ ఇన్ ఛార్జీ),సొలభం గ్రామం, జి.మాడుగుల

రైతులకు శిక్షణ



వాతావరణం-పంటలపై ప్రభావం సమగ్ర ఎరువుల యాజమాన్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాం. సామలు పంటపై పొలంబడి కార్యక్రమం నిర్వహించాం. జీవామృతాలు, కషాయాలు తయారీ వాడకంపై శిక్షణ ఇస్తున్నాం. దీని వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించాం. పంటలు వేసిన రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయ దిగుబడులు సాధించటానికి సూచనలు, సలహాలను అందిస్తున్నాం.

– పాత్రుడు, మండల వ్యవసాయాధికారి, జి.మాడుగుల

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరురూరల్: ముంచంగిపుట్టు, సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు నేపథ్యంలో మండలంలోని గ్రామలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, అదే విధంగా హుకుంపేట సబ్‌స్టేషన్‌లో 11కేవీ అడ్డుమండ ఫీడర్‌లో మరమ్మత్తు పనుల నిమిత్తం సన్యాసమ్మపాలెం, బారపల్లి, ములియపుట్టు, కొంతిలి, గడ్డికించుమండ, గ్రామాలకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతందని ఈఈ ఎ.వి.ఎస్.అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

పాఠశాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీసాయిహర్ష

ముంచంగిపుట్టు: ఉపాధ్యాయలు, పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు పాఠశాలల అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో ఎం.శ్రీ సాయిహర్ష అన్నారు.మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల-1, 2లలో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లుతో విద్యాశాఖ అధికారులు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.విద్యాకమిటీ పాఠశాలలో చేయాల్సిన పనులు, తనిఖీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీసాయి హర్ష మాట్లాడుతూ విద్యా కమిటీ చైర్మన్లు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అమలు, విద్యార్థుల హాజరు వంటిపై ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలని సూచించారు. ఎంఈవోలు కృష్ణమూర్తి, రత్నకుమార్, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో పీసా కమిటీ ఎన్నికలు

అనంతగిరి(అరకులోయటౌన్): మండలంలోని బొర్రాగేటు వలస, అనంతగిరి, టోకూరు, జీనబాడు, కాశీపట్నం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించి, కమిటీ ఎన్నికల నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆయా గ్రామ సచివాలయాల్లో, లక్ష్మీపురం సామాజిక భవనం, వేంగడ అంగన్‌వాడీ భవనం, కొత్తూరు రైతు భరోసా కేంద్రం. కోనాపురం, దిగువసోన్నా, కొండిబ, పెదబిడ్డ, కంబర్తి, భీసుపురం, గుమ్మ, పెదకోట, కివర్ల, చిలకలగెడ్డ, వాలసీ గ్రామాల్లోని పాఠశాల భవనాల్లో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా మధ్యాహ్నం 2 నుంచి మండలంలోని బొర్రా రైల్వేస్టేషన్, ఎగువశోభ, పాతకోట, మర్డగుడ, కోనపురం, జాకరవలస, డముకు, మేడపర్తి, పట్టి, పెదగంగవరం, చెరుకుబిడ్డ, బంగారంపేట, డొంకపూట్, శివలింగపురం . జాలడ, నిమ్మలపాడు పాఠశాల భవనాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని, ఎగువసోన్నా, రేగుపాలెం గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద గ్రామసభ, పీసా కమిటీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ప్రజలు సహకరించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు.

అరకులోయటౌన్: మండలంలో 56 గ్రామాల్లో 3,4 తేదీల్లో పీసా గ్రామసభలు కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవోఅడపా లవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంభందించి అన్ని ఏర్పాటు పూర్తి చేశామన్నారు.

గంగవరం: మండల కేంద్రమైన గంగవరంలో పెసగ్రామసభ నేటి ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారి కె.విశ్వనాథ్ తెలిపారు. సర్పంచ్ కలుముల అక్కమ్మ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ గ్రామసభలో పీసా గ్రామ కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శి ఎన్నిక నిర్వహిస్తామన్నారు. గ్రామ పరిధిలో ఓటు హక్కు ఉన్న 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఈ గ్రామసభకు హాజరై తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ బోయినకుమారి, సర్పంచ్ నాగులమ్మ

గూడెంకొత్తవీధి: మండలంలోని సంకాడ పంచాయతీ నిమ్మలపాలెం గ్రామంలో రూ.6లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ బోయినకుమారి, సర్పంచ్ దేశగిరి నాగులమ్మ గురువారం ప్రారంభించారు. 150 మీటర్ల మేర సీసీ రహదారిని నిర్మాణానికి గురువారం పూజలు చేసి పనులను ప్రారంభించారు. వైస్ ఎంపీపీ దేవుడు, పంచాయతీ కార్యదర్శి జ్యోతిరాణి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పావని, మాజీ జడ్పీటీసీ చంద్రరావు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాజేశ్వరరావు, శ్రీనుబాబు పాల్గొన్నారు.

సత్యవతి సేవలు మరువలేనివి



సత్యవతి దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ రమేష్, ఎంఈవోలు, ఏటీడబ్ల్యూవో తదితరులు

కొయ్యూరు: ఉపాధ్యాయురాలిగా దోసపాటి సత్యవతి 30 సంవత్సరాల పాటు విద్యార్థులకు ఎనలైని సేవలు అందించారని ఎంపీపీ బడుగు రమేష్ అభినందించారు. కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాల-2లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ చదువుతో పాటు క్రమశిక్షణలోను పేరు పొందారన్నారు. ఆమె శేష జీవితం హాయిగా గడవాలని ఆకాంక్షించారు. ఏటీడబ్ల్యువో క్రాంతికుమార్, ఎంఈవో-1,2 లు ఎల్ రాంబాబు, నాగభూషణం, హెచ్‌ఎంలు బాల మురళీకృష్ణ, మృధుబాషిణి, గీతాంజలి, మూర్తి, ప్రభుదాస్, దేవేశ్వరరావు, మహేంద్ర, గురుకుల ప్రిన్సిపాల్ సన్యాసినాయుడు తదితరులు సత్యవతి దంపతులను సన్మానించారు.

రాయితీపై తుంపర సేద్యం పరికరాలు



స్ప్రింక్లర్ సెట్లను రైతులకు అందజేస్తున్న హార్టీకల్చర్ అధికారులు, ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి: మండలంలోని ఇప్పటికే దరఖాస్తు చేసుకొన్న 15 మంది రైతులకు గురువారం బిందు, తుంపర సేద్యం పరికరాలను అందజేసినట్టు మండల హార్టీ కల్చర్ అసిస్టెంట్ రామరాజు తెలిపారు. 55 శాతం సబ్సిడీపై ప్రభుత్వం ఈ పరికాలను అందజేస్తోందని, ఆసక్తి గల ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ. రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2.50 అంగుళాల పరికరాల వాస్తవ ధర రూ. 24,177 కాగా రైతు సబ్సిడీపై రూ.12,331కు అందజేస్తున్నట్టు చెప్పారు. అదే విధంగా 3.50 అంగుళాల పైపుల మార్కెట్టు ధర రూ. 28, 732 కాగా సబ్సిడీపై రూ. 17, 149 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి ఎంపీటీసీ సభ్యుడు పెద్దిరాజు, కంపెనీ ఏరియా మేనేజర్ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



దుంబ్రిగులో పీఆర్‌టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

దుంబ్రిగుడ: మండలంలోని పీఆర్‌టీయూ, యూటీఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ పీఆర్‌టీయు మండల అధ్యక్షుడు కె.లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో సుందర్‌రావు క్యాలెండర్‌లను విడుదల చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.మహేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవోతో ఆవిష్కరించి, క్యాలెండర్‌లను ఉపాధ్యాయులకు పంచిపెట్టారు.



యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో సుందర్‌రావు, నాయకులు

రామ్‌ప్రసాద్, శ్రీనివాస్, రాజు, నర్సింగ్‌రావు, కృష్ణ, రమేష్, కన్నయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం 2025 యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈవోలు కృష్ణమూర్తి ,రత్నకుమార్‌లు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు క్యాలెండర్, డైరీ, స్టిక్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో-1 కృష్ణమూర్తి మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో మండలంలో అన్ని పాఠశాలలు సర్వతోముఖంగా తీర్చిదిద్ధబడాలని, విద్యాపరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగిపోవాలన్నారు. ధర్మారావు, రాజు, గోపి, శ్రీనివాస మూర్తి, సూర్యనారాయణ, ధనుపతి, సుబ్బారావు, రఘుమణి తదితరలు పాల్గొన్నారు.



డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు కృష్ణమూర్తి, రత్నకుమార్ తదితరులు

ఏజెన్సీలో విద్యాభివృద్ధికి కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య తదితరులు

కూనవరం: ఏజన్సీలో విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా గ్రామస్తులు, ఎస్ఎంసీల సహకారంతో ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవోలు వి.వి.లక్ష్మీనారాయణ, కె.లక్ష్మయ్య అన్నారు. మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఆట) క్యాలెండర్‌ను, స్టిక్కర్ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పాఠశాలను ప్రగతి బాటలో నడిపించేదుకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని సూచించారు. అనంతరం ఆటా జిల్లా అధ్యక్షుడు సరియం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. డీఎస్సీలో ఏజన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధి నియామకాలు, ప్రమోషన్లు వందశాతం ఆదివాసీలకు అందేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వీరయ్య, జితేంద్ర, దుర్గా, భవానీ, జయమ్మ, సుజాత, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంబలం పూజ



జోలాపుట్టులో అంబలం పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

ముంచంగిపుట్టు: మండలంలోని జోలాపుట్టు పంచాయతీ కేంద్రంలో అయ్యప్ప మాలధారుల శరణు ఘోష మార్మోగింది. అయ్యప్ప సేవా పీఠంలో గురుస్వామి సూరిబాబు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగా వైభగంగా జరిగింది. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కీర్తనలు, భజనలతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. స్వామి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గురుస్వామి సూరిబాబుకు స్థానిక స్వాములు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ నెల 8న ఇరుముడులు నిర్వహించి, శబరిమాలకు పయనమవుతున్నట్టు అయ్యప్ప మాలధారులు తెలిపారు.

మోదమాంబకు వెండి బహూకరణ

మాడుగుల రూరల్: ఎం. కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మకు గ్రామానికి చెందిన మర్లోతు సత్తిబాబు, దుర్గ దంపతులు పావు కిలో వెండి బహూకరించారు.

దీన్ని సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావుకు గురువారం అందజేశారు. ఆలయాభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి వస్తు, ధన రూపంలో విరాళాలు ఇవ్వాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగిరెడ్ల లింగన్న, పడాల అప్పలనాయుడు, కలిమి గోపాల్, ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు, పోతిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగలో విత్తన శుద్ధి తప్పనిసరి

దేవరాపల్లి: వేరుశనగను సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు కె. రాజీకుమార్, సౌజన్య సూచించారు. పొలం పిలుస్తోందిలో భాగంగా గురువారం కాశీపురంలో ఏవో వై. కాంతమ్మ ఆధ్వర్యంలో నూనె గింజలలో సామూహిక ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. వేరుశనగ గింజలను మాంకోజబ్, కార్బన్‌డజిం మందుతో విత్తన శుద్ధి చేయాలని ప్రయోగాత్మకంగా వివరించారు. విత్తన శుద్ధి చేయడం ద్వారా పంటకు చీడపీడల బెడద నుంచి రక్షించుకోవచ్చునన్నారు. దిగుబడి సైతం ఆశాజనకంగా ఉంటుందని రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. వేరుశనగ పంట వేసిన 40 రోజుల తర్వాత ఏపుగా ఎదిగేందుకు దోహదపడే సూక్ష్మపోషకాలు కల్గిన మల్టీ కె మందులను రైతులకు ఉచితంగా అందజేశారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

అరకులోయటౌన్: మండలంలోని బస్కీ పంచాయతీ బిజ్జగుడ గ్రామ గిరిజనులు మౌలిక సదుపాయలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏపీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కిండంగి రామారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం బిజ్జగుడ గ్రామంలో పర్యటించి గ్రామ గిరిజనులతో మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆదివాసీ గిరిజనులకు (పీవీటీజీ) అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ, అంగన్‌వాడీ భవనాలు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ స్తంభాలున్నప్పటికి బల్బులు లేక రాత్రిళ్ల బయటకు వచ్చేయందుకు భయాందోళనకు గురవుతున్నారన్నారు. అదే విధంగా కొంత్రాయిగుడ, కంజరితోట, కొర్రాగుడ గ్రామ గిరిజనులు కూడ ఇదే సమస్యతో సతమతమవుతున్నారన్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రామారావు డిమాండ్ చేశారు. దశరథ్, దేవన్న, ఆనందరావు, సుబ్బారావు, సత్యరావు, రామచందర్, గురుమూర్తి పాల్గొన్నారు.